ప్యాకేజీలతో పార్టీల్లోకి... జోరుగా వలసలు

అటోళ్లు ఇటు..... ఇటోళ్లు అటు
పలుకుబడి ఉన్నవారికి ఫుల్ డిమాండ్

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఎన్నికల నేపథ్యంలో కొత్త ట్రెండ్ అమలు చేస్తున్నారు. ఎలాగైనా గెలవాలని, తమ పార్టీకి మంచి క్రేజ్ వచ్చిందని చెప్పుకునే ప్రయత్నంలో ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారు. డబ్బులను వెదజల్లి జంపు జిలానీలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో కాస్త పలుకుబడి ఉండి చక్రం తిప్పే నాయకులకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. అభ్యర్థిపై అసంతృప్తితో ఉన్న సర్పంచులు, గ్రామస్థాయి నేతలను టార్గెట్ చేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది. గ్రామస్థాయి నాయకులకు ప్యాకేజీల పేరుతో పార్టీలో చేర్చుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చోట మోట నాయకుల డిమాండ్లకు హామీలు ఇస్తూ పార్టీలోకి చేర్చుకున్నట్లు ప్రచారం సాగుతుంది. అయితే ఈ చేరికల్లో చెప్పుకోదగ్గ ఓటు బ్యాంక్ ఉన్న నాయకులు లేకపోవడం విశేషం. పార్టీలో చేరి కండువాలు మారుస్తున్న వారు మాత్రం ఆ పార్టీలో కొనసాగుతారా లేదా అనే స్పష్టత లేకుండా పోతుంది. కూటమిలో జనసేన, టీడీపీ నాయకులకు గ్రామ సర్పంచ్ పదవి విషయంలో ఎవరికి వారికే హామీలు ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఓటర్ల కంటే గ్రామ స్థాయి నాయకులే అటు, ఇటు దండేసుకుంటున్నారన్న ప్రచారం సాగుతుంది. ఒకప్పుడు సర్పంచ్ స్థాయి నాయకుడు పిలిస్తే జనం వచ్చేవారు. నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. అదే నాయకుడు గ్రామాల్లో ప్రచారాలు చేయాలంటే ఖర్చు అవుతుందని అభ్యర్థుల దగ్గర లకారాలు తీసుకుంటున్నట్లు సమాచారం. అభ్యర్థులకు సర్పంచ్ స్థాయి నాయకులపై చోట నాయకులు ఫిర్యాదు చేస్తే ఇది నా పెళ్లి, వారి పెళ్లి కాదు నాకు సహకరిస్తే మంచి చేస్తానని భరోసా ఇస్తున్నారట. అభ్యర్థులకు సొంత పార్టీ నాయకులు నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. అధికారం ఉన్నప్పుడు పట్టించుకోలేదని ప్రచారాలకు వెళ్లకపోవడంతో పార్టీ అభ్యర్థులు బుజ్జగిస్తున్నారు. కొంతమంది సర్పంచ్ స్థాయి నాయకులు పగలు తమ పార్టీ నాయకుడుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తూ, రాత్రివేళ ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులతో తమ ఓట్లు మీకే వేయిస్తామని చెప్పి దండుకుంటున్నట్లు సమాచారం. దీంతో అభ్యర్థులు ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో తలలు పట్టుకుంటున్నారట. ఏది ఏమైనా ఎమ్మెల్యే , ఎంపీ ఎన్నికలు వస్తే కొంతమంది గ్రామ స్థాయి నాయకులకు పండగనే చెప్పాలి.

అట్టహాసంగా బూడి నామినేషన్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: సుమారు 45 కిలో మీటర్ల మేర భారీ ర్యాలీతో వైసీపీ మద్దతుదారులతో కూటమి ప్రత్యర్థుల గుండెలదిరేలా అట్టహాసంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అనకాపల్లి జిల్లా వైసీపీ పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా, ఎన్నికల పండగ వాతావరణాన్ని తలపించేలా భారీగా ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించి, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకొని సందడి చేశారు. తొలుత డిప్యూటీ సీఎం స్వగ్రామం తారువలో మార్లమాంబ అమ్మవారిని దర్శించుకొని ర్యాలీగా కె.కోటపాడు, చౌడువాడ, వెంకన్నపాలెం, మీదుగా అనకాపల్లి గుండాల జంక్షన్, నాలుగు రోడ్ల జంక్షన్, సుంకరమెట్ట జంక్షన్, మీదుగా అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం చేరుకొని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట ఎంపీ సత్యవతి, అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ ఉన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జిల్లా నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు నామినేషన్

విశాలాంధ్ర - నక్కపల్లి: జనసందోహం మధ్య వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు 3 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. పాయకరావుపేట నియోజవర్గం అసెంబ్లీ స్థానానికి వైసీపీ పార్టీ అభ్యర్థిగా కంబాల జోగులు స్థానిక వైఎస్సార్ పార్టీ కార్యాలయం నుండి భారీగా జాతీయ రహదారిపై ర్యాలీ వెళ్లి వైసీపీ అభ్యర్థి కంబాల జోగులతో పాటు ఆ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ, చిక్కాల రామారావు, బొలిశెట్టి గోవిందరావు, డివి సూర్యనారాయణరాజు నామినేషన్ పత్రాలను సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.గీతాంజలికి అందజేసారు. ముందుగా కోటవురట్ల, యస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట గ్రామాలకు నుంచి వాహనాలపై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా చేరుకున్నారు. ఈ మేరకు వైఎస్సార్ పార్టీ అభ్యర్థి కంబాల జోగులు 3 సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు రావడంతో జనవాహినితో రోడ్డు కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ జిల్లా నాయకులు బోడ్డేడి ప్రసాద్, మాతా గురునాధరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి అనిత నామినేషన్

విశాలాంధ్ర - నక్కపల్లి: పాయకరావుపేట నియోజవర్గం అసెంబ్లీ స్థానానికి సంబంధించి ఎన్‌డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా వంగలపూడి అనిత తన నివాసం క్రిష్ గార్డెన్ నుంచి భారీగా మద్దతుదారులతో సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.గీతాంజలికి నామినేషన్ పత్రాలను అందజేసారు. యస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల గ్రామాలకు నుంచి భారీగా వాహనాలపై కార్యకర్తలు ఆర్వో కార్యాలయం వద్దకు చేరు కున్నారు. ఈ మేరకు వంగలపూడి అనితతోపాటు అనకాపల్లి ఎంపి అభ్యర్థి సీఎం రమేష్, పాయకరావుపేట జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి, టీడీపీ సీనియర్ నాయకులు వినోద్‌రాజుతో కలిపి ఆర్వో 1 సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జాతీయ రహదారిపై కార్యకర్తలు రావడంతో జనవాహినితో రోడ్డు కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో నియోజవర్గం నాలుగు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల వైసీపీ అభ్యర్థి అనురాధ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా ఈర్లె అనురాధ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యవేణికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గ ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపిస్తారనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సతీమణి బూడి రమణమ్మ, వైసిపి మండల అధ్యక్షులు పెదబాబు, పట్టణ అధ్యక్షులు బమ్మిశెట్టి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

బండారు నామినేషన్‌కు మద్దతుగా ర్యాలీ

విశాలాంధ్ర - దేవరాపల్లి: మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు సత్యనారాయణమూర్తి సోమవారం ఉదయం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి దేవరాపల్లి మండలం నుండి టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు వేల మందిగా కార్లు, ఆటోలు, బైక్స్‌పై తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి తరలి వచ్చిన దేవరాపల్లి మండలం ప్రతి ఒక్కరికీ కూటమి కార్యకర్తలకు బండారు సత్యనారాయణమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

నామినేషన్‌ల కోలాహలం

విశాలాంధ్ర - యస్.రాయవరం: పాయకరావుపేట నియోజవర్గం నక్కపల్లిలో నామినేషన్ కోలాహలం నెలకొంది. నియోజకవర్గం కేంద్రమైన నక్కపల్లిలో ప్రధాన పార్టీలైన వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు, టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వంగలపూడి అనిత ఇద్దరు నామినేషన్ వేయడంతో కార్యకర్తలు అధిక సంఖ్యలో రావడం జరిగింది. వైసీపీ అభ్యర్థి కంబాల జోగులు నక్కపల్లి బస్టాండ్ నుండి ర్యాలీగా రావడం అదేవిధంగా కూటమి అభ్యర్థి వంగలపూడి అనిత తన ఇంటి వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి రావడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. నామినేషన్ వేసి వచ్చే వరకు ఇరు పార్టీల కార్యకర్తలు రోడ్డుపై ఉండటంతో వాహనాలు కొద్ది సేపు నిలిచిపోయాయి. స్థానిక పోలీసులు తక్షణమే రోడ్డు ఖాళీ చేయించి ట్రాఫిక్‌ను కమబద్రీకరించారు.

టీడీపీ నాయకులను కలిసిన పంచకర్ల

విశాలాంధ్ర - పరవాడ: పెందుర్తి అసెంబ్లీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు పరవాడ సీనియర్ నాయకుడు పైల సన్యాసిరావు మాస్టారును సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ఈ మేరకు పంచకర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని టీడీపీ నాయకులు హామీ ఇచ్చారు.అనంతరం టీడీపీ నాయకులు పంచకర్లను శాలువాతో సత్కరించారు. మాష్టారు నివాసంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు పైల చిన్న అక్కునాయుడు, పైల రామచంద్రరావు, గండి మహేష్, గండి లక్ష్మి, తేలు చలపతిరావు, పోతల బుజ్జి, ఈర్ల సతీష్, గణపర్తి ఈశ్వరరావు, పిల్లా జగదీష్, బండారు అశోక్, అనిమిరెడ్డి శ్రీను, పోతల మాధవరావు, గోల్డ్ షాప్ గణేష్, పోతల గోపి, పైలా నరసింగరావు, పైలా సింహాచలం నాయుడు తోపాటు బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో వ్యవస్థలు విధ్వంసం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని కూటమి నేతలు ఆరోపించారు. సోమవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామ్ మూర్తి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగ దీశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలపై దాడులు చేసి కేసులు పెట్టడమే ధ్యేయంగా పనిచేశారని ఆరోపించారు. పంచాయతీరాజ్ వంటి కీలకశాఖకు మంత్రిగా ఉన్న ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నియోజకవర్గానికి గానీ, జిల్లాకు గానీ ఏం అభివృద్ధి పనులు చేశారో తెలియజేయాలన్నారు. నియోజకవర్గ మంత్రిగా పేరుబడ్డ బూడికి మరో ప్రత్యామ్నాయం లేకనే అనకాపల్లి ఎంపీ సీటిచ్చారన్నారు. రెండురోజుల క్రితం సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్రలో బీసీకి చెందిన ఉపముఖ్యమంత్రి, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు కనీసం అవకాశం కూడా ఇవ్వలేదని, దీన్ని బట్టి బీసీ పట్ల, బూడి సమర్థత పట్ల సీఎం జగన్‌కు ఎంత ప్రేమ ఉందో స్పష్టమౌతోందన్నారు. ప్రజావేదిక విధ్వంసంతో ప్రారంభమైన జగన్ పాలన, గడచిన ఐదేళ్లలో అవినీతి, అరాచకాలు, దోపిడీలతోనే సాగిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిందన్నారు. ఒక్కసారి అవకాశం అని అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని, మరోఛాన్సిస్తే ఇప్పటివరకు ఆస్తుల తాకట్టులకు పరిమితమైన స్థితి నుంచి ఇక ఏకంగా ఏపీని అమ్మకానికి పెట్టేస్తారన్నారు. జగన్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు నిర్వీర్యం అయ్యాయని, ఒక్క కార్పొరేషన్ నిధులు కేటయించ లేదన్నారు. మాడుగుల నియోజకవర్గంలో ఒక్క రోడ్డును వేయలేని బూడి ముత్యాలనాయుడు, ఎంపీగా ఏం సాధిస్తారని ప్రశ్నించారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే సీఎం రమేష్‌ను గెలిపించాలని కోరారు.

ఈ జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు దోచుకోవడం దాచుకోవడంలో పోటీపడ్డారని, జిల్లా అభివృద్ధిని నిర్వీర్యం చేశారన్నారు. జిల్లాలో సుగర్ ఫ్యాక్టరీలన్నీ మూతపడినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు. ప్రధాని, కేంద్ర మంత్రులతో సత్సంబంధాలు ఉన్న సీఎం రమేష్‌తోపాటు ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును సీఎంగా, మోదీని ప్రధానిగా చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బీజేపీ నాయకులు కర్రి చిట్టిబాబు పాల్గొన్నారు.

మాడుగుల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

బండారు సత్యనారాయణమూర్తి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఒక్కసారి గెలిపిస్తే మాడుగుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని మాడుగుల ఎన్డీఏ అభ్యర్థి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మాడుగుల తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి దాఖలు పరిచారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో కేజే పురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ఘాటీరోడ్డు మీదుగా మాడుగుల చేరుకుని మాడుగుల బస్టాండ్ ఆవరణలో ఆయన మాట్లాడారు. గతంలో మూడుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారని ఒకమారు మంత్రిగా పనిచేసానని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే యువతకు ఉపాధి అవకాశంలో కల్పించడమే కాకుండా వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మారుస్తామన్నారు. సుగర్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయడంతో పాటు అనుబంధ పరిశ్రమలను తీసుకువస్తామన్నారు. వడ్డాది నుండి పాడేరుకు చీడికాడ నుండి మాడుగుల మీదుగా ఘాట్ రోడ్డు వరకు ఫోర్ లైన్ రహదారి సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోయాయని, మన పిల్లల భవిష్యత్తు బాగుండాలన్నా, రహదారుల సౌకర్యం మెరుగుపరచాలన్నా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రావాలన్నారు. మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ పూర్తి మద్దతు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బండారుకు ఉంటుందని, భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత జనసేన పార్టీ తీసుకుంటుందన్నారు. పంచకర్ల రమేష్ బాబు సూచనలతో గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల టీడీపీ ఇన్‌చార్జ్ పివిజి.కుమార్, సన్యాసినాయుడు, పుప్పాల అప్పలరాజు, ఎంపీ రమేష్ సోదరుడు రాజేష్, మాధవ్ పదివేల మంది కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పది ఫలితాలలో బాలికలదే పై చేయి

91.45 శాతం బాలికలు
86.73 శాతంతో బాలురు ఉత్తీర్ణత

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో బాలికలు సత్తా చాటారు.91.45 శాతంతో బాలికలు ఉత్తీర్ సాధించగా 86.45 శాతంతో బాలురు ఉత్తీర్ణత సాధించారు. గత విద్యా సంవత్సరం 77.74% సాధించగా, ఈ ఏడాది 11.30% అధిక ఉత్తీర్ణతా సాధించారు. జిల్లా ఉత్తీర్ణతా శాతం 89.04%. మొత్తం మీద రాష్ట్ర స్థాయిలో 12వ స్థానంలో నిలిచింది. జిల్లా నుండి రెగ్యులర్‌గా 10820 మంది బాలురు, 10349 మంది బాలికలు హాజరు కాగా వీరిలో బాలురు 9384 మంది, బాలికలు 9464 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 21169 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 18848 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 14725 మంది ప్రథమ శ్రేణిలో, 2867 మంది ద్వితీయ శ్రేణిలో, 1256 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. పాయకరావుపేట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థి కోటిపల్లి సత్య ధన స్వాతి 592 మార్కులతో జిల్లా లో ప్రథమ స్థానంలో నిలవగా, పాయకరావుపేట మండలంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంటపల్లి విద్యార్థి గట్టెం శ్రీలేఖ 591 మార్కులతో జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచింది. పాయకరావుపేట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థి జానా లలిత భవాని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడచీపురుపల్లి విద్యార్థి దూడ రఘు ఇరువురూ 588 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు.

ఉపాధి కూలీలతో మాటా మంతి....

విశాలాంధ్ర - చోడవరం: స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, చోడవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ సోమవారం చోడవరం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దామునాపల్లి, ఎం.గందవరం, కొత్తపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ఉపాధి కూలీలతో ముచ్చటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి, చోడవరంలో తనకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే చోడవరం మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ ముఖ్యమంత్రి జగన్ నిష్పక్షపాతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని చెప్పారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు కానున్నాయని, ఇందుకు సంబంధించి త్వరలో పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తుందని చెప్పారు. చోడవరం మండలంలో కూడా అనేక కార్యక్రమాలు చేపట్టామని మీ మీ గ్రామాల్లో కూడా పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రహదారి రవాణా సౌకర్యాలు కల్పించామని అనేక మందికి సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి చేకూర్చమని చెప్పారు. చివరకు నిధులు మంజూరైన చోడవరం ప్రధాని రహదారితో పాటు పలు రహదారులు నిర్మించడానికి తెలుగుదేశం కాంట్రాక్టర్ ఇబ్బంది పెట్టడంతో సొంత డబ్బును వెచ్చించి రోడ్డు నిర్మించమని గతంలో ఏ ఎమ్మెల్యే ఇలాగ చేయలేదని అన్నారు. కాబట్టి మరోసారి తనకు అవకాశం ఇవ్వడం ద్వారా ప్రభుత్వంలో చోడవడానికి మంచి ప్రాధాన్యత కల్పించిన వారు అవుతారని ఆర్థిక ఆశీర్వాదం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, మండల పార్టీ అధ్యక్షుడు డి.వెంకట్రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

డైట్ కాలేజీకి భారత విద్య ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లా కేంద్రంలో గల దాడి ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీకు 2022 - 2023 విద్య సంవత్సరంలో నాణ్యత, నైపుణ్యతతో కూడిన విద్యను పరిగణలోకి తీసుకొని నైపుణ్యత సంస్థల ద్వారా భారత విద్య సమర్థత అవార్డులను పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు తెలియజేసారు. అకాడమిక్, పరిశోధనాత్మక అంశాలతో విద్యను అందిచడంలో అపార అనుభవం కల్గిన కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్‌ని గుర్తిస్తూ వారికి జీవిత కాల సాధన అవార్డు (లైఫ్ టైం అచివ్మెంట్ అవార్డు)ను బహుకరించారని సంతోషాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా విద్యలో శ్రేష్ఠతను గుర్తించి డైట్ కళాశాల "ఓవరాల్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్" అవార్డును పొందిందని తెలిపారు. ఈ రెండు అవార్డులను ఈనెల 21న ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి .ప్రసాద రెడ్డి, ఎఐసిటిఈ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్ర శేఖర్ చేతులమీదుగా ఏయూలో అందజేశారని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల విభాగాధిపతులు డా కె.సుజాత, డా. గోపాలమ్మ, డా. పూర్ణాప్రియ, డా. వెంకటేశ్వరరావు, ఎ.దేవి ప్రసాద్, డా. పవిత్ర, అకాడమిక్ డీన్ డా. పార్వతి, డీన్ అడ్మిన్ డా. ఈశ్వరరావు, అకాడమిక్ కో ఆర్డినేటర్ కృష్ణ నాగ్ హర్షం వ్యక్తం చేశారు.

నీడనిచ్చే పచ్చని చెట్లు నరికివేత

విశాలాంధ్ర - కే.కోటపాడు: రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు నరికి వేస్తున్నారు. కొత్తగా విద్యుత్ స్తంభాలు వేస్తూ ఉండడంతో ఈ దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రజాధనంతో రోడ్ల కిరువైపులా వివిధ రకాలు చెట్లను నాటింది. నాటిన చెట్లకు ఎరువులు నీరు వేయడంతో పాటు కంచె కూడా ఏర్పాటు చేసి పెంచారు. కానీ నేడు విద్యుత్ స్తంభాలు వేస్తూ ఉండడంతో వాటన్నింటినీ మొదలుతో సహా తొలగించేస్తున్నారు. ఇకనుండి అయినా సరే రోడ్లకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు కింద తక్కువ ఎత్తు పెరిగే పండ్ల మొక్కలను నాటాలని ప్రజలు కోరుతున్నారు. సపోటా, నారింజ, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, జామ, అరటి తదితర పండ్ల మొక్కలను రోడ్లకు ఇరువైపులా నాటడంతో కొందరికి ఉపాధి ఫలసాయం కూడా దక్కుతుందని పైన విద్యుత్ తీగలు ఉన్న వీటిని తొలగించాల్సిన అవసరం లేదని ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

పదిలో 91.2% ఉత్తీర్ణత

విశాలాంధ్ర - కే కోటపాడు: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కే కోటపాడు జడ్పీ హైస్కూల్ కు చెందిన పొన్నగంటి యామిని 588 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. చౌడువాడ జడ్పీ హైస్కూల్‌కు చెందిన పి.లోష్ణవి 570 మార్కులతో ద్వితీయ స్థానం, సూర్య బాసర పాఠశాలలో చదివిన గుంప కళ్యాణి 562 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు ఎంఈఓ కే.సత్యనారాయణ తెలిపారు. కాగా మండలంలోని గురువాడ, ఏ.కోడూరు, పాత వలస, మేడిచర్ల, కే.కోటపాడు, గుండుపాలెం చౌడువాడ, కస్తూరిబా పాఠశాలలతో పాటు రెండు ప్రైవేటు పాఠశాల నుండి మొత్తం 544 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 496 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

రాజీనామా బాటలో అంకుపాలెం వాలంటీర్లు

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మండలం అంకుపాలెం సచివాలయం పరిధిలో గల ఏడుగురు వాలంటీర్లు సోమవారం స్వచ్ఛంద రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని, అలాగే చోడవరంలో ధర్మ శ్రీని మరల గెలిపించడం కోసం తామంతా రాజీనామా చేయడం జరిగిందన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - పాయకరావుపేట: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యాసంస్థలో చదివిన అడారి తనుశ్రీ 595/600 మార్కులు, యల్లపు షణ్ముఖ ప్రియ 592/600 మార్కులు, కుక్కా యామిని జ్యోతిక 589/600 మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు. 225 మంది విద్యార్థులలో 135 మంది 500 పైగా మార్కులు, 62 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాదించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కే. నరసింహారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్‌కి మద్దతుగా ర్యాలీ

విశాలాంధ్ర - చీడికాడ: కాంగ్రెస్ పార్టీ మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు శ్రీనివాస్ నామినేషన్‌కు మద్దతుగా మండల నాయకులు ర్యాలీ చేపట్టారు. మండలం నుండి మాడుగుల వరకు భారీ స్థాయిలో ర్యాలీగా వెళ్లి మాడుగుల ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఆయనతో పాటు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి వేగి వెంకటేష్ విచ్చేసారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

జనసేన రెబల్ అభ్యర్థిగా ఎరిపల్లి కాసులు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ రెబల్ అభ్యర్థిగా పూడిమడక గ్రామానికి చెందిన మత్స్యకార సంఘ జాతీయ ఉపాధ్యక్షులు ఎరిపల్లి కాసులు (కిరణ్) సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి వ్యక్తికి సీటు ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. తన అవినీతిని పార్టీ దృష్టికి తీసుకెళ్తే తనపై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. అలాంటివారికి ఎమ్మెల్యే సీటు ఇవ్వడంతో జనసేన పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. నియోజవర్గంలో ప్రధాన పార్టీలకు ప్రజలు పట్టం కట్టిన ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. పేద ప్రజలకు మంచి చేయాలని బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర
పేజి : 2
అనకాపల్లి
మంగళవారం 23, ఏప్రిల్ 2024

పది ఫలితాల్లో రవీంద్ర భారతి విజయదుందుభి

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: పదవ తరగతి ఫలితాల్లో రవీంద్ర భారతి విద్యార్థులు తమ సత్తాను చాటారు. క్రమశిక్షణనే ఆయుధంగా మలచి, నవీన పద్ధతులు, పురాతన విలువలు నానుడితో సుపరిచితమైన రవీంద్ర భారతి విద్యాసంస్థలు అందించిన ప్రోత్సాహం, విలువలతో కూడిన విజ్ఞానం, పాఠ్యప్రణాళికా రచనా విధానం, ఉపాధ్యాయులు అందించిన ప్రేరణ, తమ విజయానికి దోహదమయ్యాయి అని విజయాన్ని సాధించిన విద్యార్థులు పేర్కొన్నారు. తమ విద్యార్థులు సాధించిన విజయంతో తమకెంతో ఆనందంగా, సంతోషంగా ఉన్నదని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించడానికి మరింత ఉత్సాహంతో, ఉత్తేజముతో ప్రణాళికా విధానాన్ని రూపొందిస్తామని, ఇంత గొప్ప ఫలితాలు సాధించిన మా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతున్నట్టు రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ యం.యెస్.మణి తెలిపారు. అనకాపల్లి రవీంద్ర భారతి పాఠశాలలో శత శాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశంసలను పొందారు. ఈ విజయంలో కరణం నిఖిల్ సూర్య(578/600), కోరుకొండ జాహ్నవి (578/600) అగ్రస్థానంలో నిలిచారు.

10వ తరగతి ఫలితాలలో సత్తా చాటిన అనకాపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు

జిల్లా కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమైన ప్రతిభ కనబరిచారు. పైలమౌళి 573 మార్కులతో ప్రథమ స్థానంలో, 572 మార్కులతో ఇంద్ర ఆకాష్ రెండో స్థానంలో,555మార్కులతో వర్ధన్ మూడో స్థానంలో నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 60 మంది విద్యార్థులు తమ గురుకులం నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయగా, 20 మంది విద్యార్థులకు 500 మార్కులు దాటి వచ్చాయని, విద్యార్థులు అందరూ కూడా పదో తరగతి పరీక్షలు ఉత్తీర్ణత పొందారని తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బీసీ సంక్షేమ గురుకులాల సొసైటీ సెక్రటరీ ఆకేపాటి కృష్ణమోహన్, అనకాపల్లి జిల్లా బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ నల్లమిల్లి వెంకట్ రెడ్డి, అనకాపల్లి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రిన్సిపల్ మహేంద్ర నాథ్ పట్నాయక్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కర్రి గంగాధర్, గురుకుల పాఠశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు
ఏవోబీలో మావోల కదలిక తగ్గింది: డీఐజీ విశాల్ గున్నీ

విశాలాంధ్ర – విశాఖ క్రైమ్: ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్ర ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలిక తగ్గిందని డీఐజీ విశాల్ గున్నీ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పక్కనగల పాత జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిఐజి ముందు సౌత్ బస్తర్ డివిజన్ కు చెందిన ఆరుగురు మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఐజి మాట్లాడుతూ లొంగి పోయిన వారిలో ముగ్గురు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారన్నారు. ఈ ఆరుగురు మావోయిస్టులు చత్తీస్ ఘడ్ – ఆంధ్ర సరిహద్దుల్లోని చాలా దాడుల్లో పాల్గొన్నారని ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారందరిపై నగదు రివార్డులు ఉన్నాయని. పలు మావో యిస్టు కార్యకలాపాల్లో వీరంతా కీలక పాత్ర పోషించా రన్నారు. వీరిలో డీసీఎం గా ఉన్న కుహరం మిదిలేష్ అలియాస్ రాజుపై రూ.5 లక్షల రివార్డ్ ఉందని తెలిపారు. మావోయిస్టులు లొంగిపోతే వారికి ఏపీ ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన ఆర్థిక సహాయం, ఇతర సహకారం అందిస్తామన్నారు. గత మూడేళ్లుగా ఏ ఓ బీలో మేజర్ ఎన్ కౌంటర్లు జరిగా యన్నారు. ఏఓబీ బోర్డర్‌లో రాష్ట్ర పోలీసులు బాగా పనిచేస్తున్నారని, అందుకే ఇక్కడ లొంగుబాట్లు ఎక్కువగా ఉంటున్నా యన్నారు. అదేవిధంగా సౌత్ బస్తర్ నుంచి ఎక్కువ మంది లొంగిపోవడానికి రాష్ట్ర పోలీసుల పాల సీనే కారణం అని చెప్పారు. లొంగుబాట్ల కోసం ప్రత్యేక పోలీస్ వ్యవస్థ పని చేస్తుందన్నారు. ఏపీ పోలీసులు వారిని రిసీవ్ చేసుకొనే

విధానం వలన మావోయిస్టులు సరెండర్ అవుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో డివిజన్ కమిటీ సభ్యుడు కుహరం మిదిలేష్ అలియాస్ రాజు, ఏరియా కమిటీ సభ్యులు భరసే మాసా, వెట్టి భీమా, వంజం రామే అలియాస్ కమల, దళ సభ్యురాళ్లు మడకం సుక్కి దూడి సోని ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు జిల్లాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసామన్నారు.

పదిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర – నక్కపల్లి: పదవతరగతి ఫలితాలలో స్థానిక మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. సోమవారం విడుదల చేసిన ఫలితాలు లో గొడిచర్ల హైస్కూలులో 195 మందికి గాను 163 మంది ఉత్తీర్ణత సాధించి 84% ఫలితాలు సాధించారని ఆ పాఠశాల నుండి విద్యార్థి వి.జగదీష్ 581 మార్కులను సాధించి మండల టాపర్ గా నిలిచాడని నరేష్ తెలిపారు.వివరాలలోకి వెళితే స్థానిక కె.జి.బి.వి. పాఠశాల నుండి 32 మంది హాజరుకాగా 30 మంది ఉత్తీర్ణత సాధించి 98% ఫలితాలు సాధించారని అన్నారు. గురుకుల పాఠశాలలో 79 మందికి 72మంది ఉత్తీర్ణత సాధించి 91% సాధించారన్నారు.అదేవిధంగా స్థానిక బాలికోన్నత పాఠశాలలో 89%, బాలుర ఉన్నతపాఠశాలలో55%, దేవవరం పాఠశాలలో 83%, పెదబోదుగల్లం హైస్కూలులో 89%, జానకయ్యపేట హైస్కూలులో 71%, రాజయ్యపేట హైస్కూలులో63% వేంపాడు ఉన్నతపాఠశాలలో 87%,డి.ఎల్.పురం హైస్కూలులో 84%, చినదొడ్డిగల్లు హైస్కూలులో 82% జానకయ్యపేట హైస్కూలులో 71%తో మంచి ఫలితాలు సాధించారని మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ తెలిపారు. ఇదిలా వుండగా ఉద్దండపురం హైస్కూలు 98%, గురుకుల పాఠశాలలో 98% ఫలితాలు సాధించి మండలంలో అత్యధిక ఫలితాలు సాధించిన పాఠశాలల్లో అగ్ర స్థానంలో నిలిచాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం విడుదల చేసిన ఫలితాలలో ప్రతిభ చూపిన చిన్నారులను పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, రాణిలలిత, సుందరరావు, రామ ప్రతాపరావు , నారాయణరావు,సత్యారావు అప్పలరాజు, త్రినాధరావు, చోడిశెట్టి సత్యనారాయణ తదితరులు అభినందించారు.

పదోతరగతి ఫలితాల్లో శ్రీ ఆదర్శ పాఠశాల ప్రతిభ

విశాలాంధ్ర – యస్. రాయవరం :మండలంలో అడ్డురోడ్డు తిమ్మాపురం గ్రామం లోని ఉన్న శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ కనపరచింది. మండలంలోని అన్ని పాఠశాలలో కన్న శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్ విద్యార్థి నల్లమాటి జీవన్ కుమార్ 600 గాను 583 మార్కులు వచ్చినట్లు కరస్పాండెంట్ నల్లపరాజు సీతారామరాజు తెలిపారు. ఆ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి శు భాకాంక్షలు తెలిపారు.

బూడి నామినేషన్ కార్యక్రమంలో గోవింద్ పట్నాయక్

విశాలాంధ్ర – పెందుర్తి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెందుర్తి నియోజకవర్గం నుండి జీవీఎంసీ 96వ వార్డు వైసీపీ అధ్యక్షుడు ఫిలిం సెన్సార్ బోర్డు మాజీ సభ్యుడు ఆదిరెడ్డి మురళి వైయస్సార్ రెడ్డి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద పట్నాయక్ తదితరులు తరలి వెళ్లారు. ముత్యాల నాయుడును పూలమాలతో సత్కరించిన మురళి, పట్నాయక్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీగా గెలుపొందాలని ఆకాంక్షించారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులుకు అప్పులు లేవు

విశాలాంధ్ర – పాయకరావుపేట: పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులుకు ఆస్తులే గాని అప్పులు లేవని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఇచ్చిన డిక్లరేషన్ లో పేర్కొన్నారు. పాయకరావుపేట వైసీపీ అభ్యర్థిగా బీఫామ్ అందుకున్న కంబాల జోగులు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు ఎటువంటి అప్పులు, పోలీస్ కేసులు లేవని డిక్లరేషన్ లో పేర్కొన్నారు. అలాగే చేతి నిల్వ రూ. 10 లక్షలు, ఎస్ బి ఐ ఇన్సూరెన్స్ రూ. 10 లక్షలు, రూ. 40 లక్షలు విలువ చేసే కారు, రూ. 4 లక్షలు విలువ చేసే బంగారం, బ్యాంకులో రూ. 8 లక్షలు, రూ. 44 లక్షల 75 వేలు విలువచేసే 794 చదరపు గజాలు స్థలం ఉన్నట్లు కంబాల జోగులు డిక్లరేషన్ లో పేర్కొన్నారు.

మీతో ఎల్లప్పుడూ అండగా వుంటా: వాసుపల్లి

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: దక్షిణంలో నిత్యం మీతో ఉండే నాయకుడిగా మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఐదేళ్లు అండగా ఉంటానని దక్షిణ నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా ఇచ్చారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం 30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం, అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు, సురకల వేణు ఆధ్వర్యంలో బాలు సారథ్యంలో సుమారు వందమంది జనసేన యువత వైసీపీలో చేరారు. వారికి కండువా కప్పి గణేష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. యువతకి భవిష్యత్తు నిచ్చేది జగనన్న మాత్రమేనని, వైసీపీని ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకువచ్చే బాధ్యత ప్రతి ఒక్క యువత తీసుకోవాలని కోరారు. వైసిపి పార్టీలో చేరిన వారిలో జనసేన క్రియాశీలక కార్యకర్తలు ఉడిగల కార్తీక్, పవన్, కుమార్, కిషోర్, నరేష్, తరుణ్, వైసిపి నేతలు దశమంతుల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కార్యాచరణతో దాడులు నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: అక్రమ మద్యం సరఫరా, రవాణా అరికట్టేందుకు అనకాపల్లి జిల్లా సెబ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీసులు ఉమ్మడి కార్యాచరణతో దాడులు నిర్వహించాలని సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ ఆదేశించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో , ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నిర్వహించిన సంయుక్త సమావేశం లో ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను మభ్య పెట్టేందుకు అక్రమ మద్యం పంపిణీ, అమ్మకాలు నిరోధించేందుకు రెండు శాఖలు ఉమ్మడి కార్యాచరణతో నిఘా పెట్టి, ఇంటిలిజెన్స్ సమాచారం మేరకు రైడ్ లు చేయాలన్నారు. వైన్ షాపులో పనిచేస్తున్న సేల్స్ మాన్, సూపర్వైజర్ లపై నిఘా ఉంచి, రోజువారి మద్యం అమ్మకాల్లో తేడాలు గమనించాలన్నారు. మద్యం డిపో నుండి వైన్ షాపులకు తరలించే మద్యం తాలూకా స్టాక్ రిజిస్టర్ లను తనిఖీలు చేయాలన్నారు. చట్ట వ్యతిరేకంగా ఇతర జిల్లాల నుండి వచ్చే మద్యంపై నిఘా ఉంచి దాడులు చేయాలన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి ఈ.ఎస్ జయ సింహ చౌదరి, ఏ.ఈ.ఎస్ డి.శైలజ రాణి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీదేవితోపాటు సెబ్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

లిబరేషన్ పార్టీ అభ్యర్థిగా గణేష్

విశాలాంధ్ర – చోడవరం : అసంఘటిత కార్మిక వర్గానికి చెందిన కష్టజీవి సవరాల గణేష్, సి.పి.ఐ.(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ చోడవరం అభ్యర్థిగా నామినేట్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య దేశ రాజధాని నుండి పంపిన నియామక పత్రాలను సోమవారం వి.ఎస్. అజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికుడు సవరాలు గణేష్ కు లిబరేషన్ పార్టీ టికెట్ ఇచ్చి, చోడవరం శాసనసభ నియోజకవర్గం బరిలోకి దించుతుందని తెలిపారు. కేంద్రంలోని ఫాసిస్టు మోడీ సర్కార్ కు, అటు అధికార పార్టీ వై.సీ.పి.కు, ఇటు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, జనసేన కొమ్ముకాస్తున్నాయని, తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను వదిలేసారని అజయ్ కుమార్ అన్నారు. ఈ ఎన్నికలలో దేశవ్యాప్తంగా మోడీ ఫాసిస్టు పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, కానీ మన రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పొత్తు పెట్టుకున్నాయని, వై.సీ.పి తెరవెనకాతలు ఉండి బి.జే.పి.కు మద్దతిస్తుందని తెలియజేసారు. పార్లమెంట్లో చేసిన అన్ని ప్రజా వ్యతిరేక చట్టాలను ఆ పార్టీ సమర్థించిందని అజయ్ కుమార్ గుర్తు చేశారు. ఫాసిస్ట్ మోడీ సర్కార్ కు మద్దతు ఇస్తున్న పొత్తు పార్టీలను, తొత్తు గా నిలుస్తున్న బూర్జువా పార్టీలను ఓడించాలని లిబరేషన్ పార్టీ పిలుపు ఇస్తోందని అజయ్ కుమార్ అన్నారు. ఈ నెల 24న తమ సి.పి.ఐ (ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తారని తెలిపారు. సవరాల గణేష్ నామినేషన్‌కు, ఈ నెల 24 న దాఖలకు స్థానిక దుర్గమ్మ పాక నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు జరుగు ప్రదర్శనలో పాల్గొనాలని అన్ని ప్రజా సంఘాల కు ఆయన పిలుపునిచ్చారు. మే 8వ తేదీన పార్టీ అభ్యర్థి గెలుపును కోరుతూ ప్రదర్శన, నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాలు, అసంఘటిత కార్మికులు, ఆదివాసీలు, సన్నకారు రైతాంగం మూడు నక్షత్రాల జెండా గుర్తుపై ఓటు వేసి లేబరేషన్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

లాభసాటిగా వ్యవసాయం రూపొందించాలి

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: రైతులు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ విధానాలను ఉపయోగించుకొని లాభసాటిగా వ్యవసాయం తీర్చిదిద్దుకోవచ్చని ఆచార్య ఎన్.జి రంగా విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు ఎల్.ప్రశాంతి పేర్కొన్నారు. ఉత్తర కోస్తా మండల పరిశోధన విస్తరణ సలహా మండలి సమావేశం ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశము మందిరంలో సోమవారం 22వ తేదీన ప్రారంభించబడింది. ఈ సమావేశంలో ఆచార్య ఎన్ .జి .రంగా విశ్వ విద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్. ప్రశాంతి, విస్తరణ సంచాలకులు డాక్టర్ కె ఎస్ నాయక్ హాజరయ్యారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎల్ ప్రశాంతి మాట్లాడుతూ ఉత్తర కోస్తా మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అనకాపల్లి తో పాటు నాలుగు వ్యవసాయ పరిశోధనా స్థానాలు, నాలుగు విస్తరణ కేంద్రాలు రైతులకు సేవలను అందిస్తున్నాయన్నారు.

రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పరిష్కరించే దిశగా మరియు రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా పరిశోధనలను మరియు విస్తరణ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్దేశించారు. చెరుకు, వరి ,చోడి నువ్వులు, అపరాలు, గోగురకాల రూపకల్పనలో వ్యవసాయ విశ్వవిద్యాలయ కృషి చేస్తుందని వీటితోపాటు రైతుకు సాగు ఖర్చు తగ్గించే విధంగా యాంత్రికరణ, జీవన ఎరువులు జీవ సంబంధ చీడపీడల నివారణపై రైతులకు సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అనకాపల్లి, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ పి వి కే జగన్నాధరావు ఉత్తర కోస్తా మండలంలో 2023– 24 సంవత్సరంలో జరిగిన పరిశోధన మరియు విస్తరణ ప్రగతి గురించి వివరించారు. విస్తరణ సంచాలకులు కె ఎస్ ఎస్ నాయక్ మాట్లాడుతూ ఏరువాక కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రాలు వ్యవసాయ సాగు ఖర్చు తగ్గించుకునే దిశలో యాంత్రీకరణ డ్రోన్ టెక్నాలజీ, మైక్రో ఇరిగేషన్ అనే అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు ప్రదక్షణ క్షేత్రాలు నిర్వహిస్తున్నారన్నారు.

డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర – ఆనందపురం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదేశ్వరరావు సోమవారం ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల నూతనం గా నిర్మితమైన ఆరుపడకల వార్డ్ గదిని ఆయన పరిశీలించారు. అలాగే వివిధ అంశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ప్రతినెలా పది డెలివరీలు తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరగాలని, ఆ విధంగా ప్రణాళిక అమలు చేయాలని ఆయన వైద్య అధికారిని అదేశించారు. సాధారణ ప్రసవాలు పీ హెచ్ సీ లోనే జరిగేలా చూడాలని ఆ విధంగా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని వైద్యసిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమవతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ ఎం.గంగునాయుడు, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజు 5 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర – నక్కపల్లి: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా 4 రోజున పాయకరావుపేట నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలకు సంబందించి వైకాపా–3 టిడిపి–1 అభ్యర్థులతో పాటు, జై భారత్ పార్టీ దూలపల్లి నాగేశ్వరరావు–1 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్వో కె.గీతాంజలి సోమవారం తెలిపారు.

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనితపై 7 పెండింగ్ కేసులు

విశాలాంధ్ర – పాయకరావుపేట: పాయకరావుపేట నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనితపై 7 పెండింగ్ కేసులు ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఇచ్చిన డిక్లరేషన్ లో పేర్కొన్నారు. టిడిపి అభ్యర్థిగా బీఫామ్ అందుకున్న అనిత సోమవారం నామినేషన్ వేశారు. ఇందులో తన వద్ద రూ. 20 వేల నగదు, కుమారుడు వద్ద రూ. 2 వేల నగదు చేతి నిల్వ ఉన్నట్టు డిక్లరేషన్ లో తెలిపారు. తన పేరు మీద బ్యాంకులో రూ. 1,36,194 ఉన్నట్లు తెలిపారు. అలాగే రూ. 13 లక్షలు విలువ చేసే ఇన్నోవా కారు, తనకు చెందిన రూ. 15 లక్షలు విలువైన 250 గ్రాముల బంగారం, తన కూతురు కు చెందిన రూ. 6 లక్షలు విలువైన 100 గ్రాముల బంగారం ఉన్నట్లు తెలిపారు. నక్కపల్లి మండలం క్రిష్ లేఔట్ లో 250 చదరపు గజాల్లో రూ. 1 కోటి 6 లక్షల 7 వేలు విలువ చేసే భవనం, ఇతరత్రా రుణాలు రూ.కోటి 7 లక్షల 77 వేల 872 ఉన్నట్లు వంగలపూడి అనిత డిక్లరేషన్ లో పేర్కొన్నారు.

అప్పన్న దేవస్థానం పాఠశాల వందశాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర–సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఉన్నత సంస్కృత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించింది. పాఠశాల నుండి మొత్తం 41 మంది పరీక్షలు వ్రాశారు. అందులో 31 మంది ఫస్ట్ క్లాస్, 10 మంది సెకండ్ క్లాస్, ఒకరు థర్డ్ క్లాస్ ఉత్తీర్ణత సాధించినట్లు కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాసమూర్తి, పర్యవేక్షణాధికారి విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

77వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి గుంటూరు ప్రచారం

విశాలాంధ్ర – పెందుర్తి: పెందుర్తి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటూరు వెంకట నరసింహారావు సోమవారం జీవీఎంసీ 77వ వార్డు పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక అప్పికొండ దేవాలయంలో సతీమణి భారతి తదితర కుటుంబ సభ్యులతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించిన నరసింహారావు నమ్మిదొడ్డి, పాలవలస, పిట్టవానిపాలెం తదితర గ్రామాలలో పర్యటించారు. అభిమానులు మద్దతుదారులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి మన పెందుర్తి మన అభివృద్ధికి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానికులు పలువురు అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు తమను పట్టించుకోలేదని, మీతోనే తామంతా నడుస్తామని నరసింహారావుకు విన్నవించారు. స్థానిక నాయకులు పైడిరాజు, మహేష్, శంకర్రావు, ముత్యాలరావు తదితరులు ఆయనకు మద్దతు పలికారు.

పదిలో శత శాతం ఫలితాలు సాధించిన చోడవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర – చోడవరం : చోడవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.నేహా 579 మార్కులతో స్కూల్ ఫస్ట్ సాధించగా, ఈ ఏడాది 106 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 89 మంది పాసయ్యారన్నారు. వారిలో తెలుగు మీడియం 33, ఇంగ్లీష్ మీడియం 73 మంది ఉన్నారన్నారు. ప్రభుత్వ హై స్కూల్ నుండి 85 మంది హాజరు కాగా 74 మంది పాసయ్యారన్నారు. జెడ్.పి.హెచ్.ఎస్. లక్ష్మీపురం నుండి 104 మంది హాజరు కాగా వారిలో 104 మంది పాసయ్యారన్నారు. వారిలో అత్యధికంగా కుర్రు వినోద్ 577 మార్కులు సాధించగా, కె.జయరాం చందర్ 576 సాధించాడు. లక్ష్మవరం నుండి 50 మంది హాజరు కాగా వారిలో 50 మంది ఉత్తీర్ణులయ్యారు.

అభివృద్ధి చూసి ఆదరించండి, అండగా ఉంటా..
54వ వార్డు ప్రచారంలో వైసీపీ అభ్యర్థి కె.కె.రాజు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు 54వ వార్డులో ఓల్డ్ ఐటిఐ జంక్షన్, గౌతమీ గార్డెన్స్, జ్యోతినగర్, తదితర ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ చల్లా రజిని ఈశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు ఆయనకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో రూ.400 కోట్లు పైబడి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని, అభివృద్ధిని చూసి అందరూ ఆదరించి ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.చిరంజీవి, అమర్ రెడ్డి, భాకి శ్యామ్ కుమార్ రెడ్డి, జివి రమణి, 54వ వార్డ్ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో 91 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

విశాలాంధ్ర – యస్. రాయవరం : మండలంలోని జిల్లా పరిషత్, కేజీబీవీ, బీసీ గురుకుల పాఠశాల లలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 91 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఏ ఎస్ ఎన్ ఏ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలోని 759 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావుగా అందులో 697 మంది ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కేడి ఎస్ వి ప్రసాద్ 5 79, కేవీపీ సాయి 5 74, లింగరాజుపాలెం బీసీ గురుకుల పాఠశాల విద్యార్థిని ఎం. వెంకటలక్ష్మి 573 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ప్రైవేటు పాఠశాలలో శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్లో ఎన్. జీవన్ కుమార్ 583 వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కే. విశాల్ 5 81 మార్కులు వచ్చినట్లు ప్రకటించారు.